నూతన బీజేపీ మండల అధ్యక్షుని నియమాకం

నియమాక పత్రం అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు

సిరికొండ, జనవరి 15 (ఆంధ్రప్రభ)
సిరికొండ మండల నూతన బీజేపీ మండల అధ్యక్షునిగా సంజీవ్ రెడ్డిని నియమిస్తు మంగళవారం జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి నియమాక పత్రం అందించారు. నూతనంగా సిరికొండ మండల అధ్యక్షునిగా ఎన్నికైన సంజీవ్ రెడ్డి మాట్లాడుతు. నా పై నమ్మకంతో బీజేపీ సిరికొండ మండల అధ్యక్షునిగా నియమించినందుకు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేష్ కులచారి, నిజామాబాదు పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్‌లకు అయన కృతజ్ఞతలు చెప్పాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్, బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, మండల నాయకుడు మాలవత్ మహేందర్ పాల్గొన్నారు.

ఇంచార్జ్ సూపరింటెండెంట్‌గా ప్రో. డాక్టర్ పి శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 14 (ఆంధ్రప్రభ)
నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్‌గా పీడి యాట్రిక్ ప్రొఫెసర్ డాక్టర్ పి. శ్రీనివాస్ భాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఇంచార్జీ సూపరింటెండేంట్ డాక్టర్ ప్రతి మారాజ్ నుంచి డా.శ్రీనివాస్ భాధ్యతలు చేపట్టారు. జిజిహెచ్ ఇంచార్జ్ సూపరింటేండేంట్‌కు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మహాగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

నిజామాబాద్ సాంస్కృతికం, జనవరి 15 (ఆంధ్రప్రభ)
నగరంలోని బొడ్డెమ్మ చెరువు దగ్గర గల శ్రీమహాగణపతి దేవాలయంలో విఘ్నేశ్వరునికి అభిషేకం, అర్చనలు శివునికి అభిషేకం నిర్వహించారు. అలాగే అభిషేకం మంగళహారతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో అలయ చైర్మన్ చిలుముల. భూషణ్ చారి అర్చకులు సంజయ్ శర్మ కమిటీ సభ్యులు మహీపాల్ రేడ్డి అభిమన్యు మురళి శ్రీ నివాస్ రవిచారి శ్రవణ్ భూపాల్ రాజ్ కుమార్ సూబేధర్ అశనారయణ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదవాలి

నిజామాబాద్ సాంస్కృతికం, జనవరి 15 (ఆంధ్రప్రభ)

భగవద్గీతను ప్రతిఒక్కరు చదవాలని మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేంద ర్ అన్నారు. మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బంధువుల మిత్రుల పుట్టిన రోజు సందర్భంగా ఉచితంగా భగవద్గీతను అందజేస్తున్నా మని తెలిపారు. చిన్నారులకు భగవద్గీతను ఉచితంగా అందజేస్తు న్నట్లు ఆయన తెలిపారు. దేవాల యాలకు స్వాములకు ప్రముఖులకు భగవద్గీతను అందజేయడం జరుగుతోందని అన్నారు. అందులో భాగంగా పసుపు బోర్డు సెక్రటరీ హేమలత కు భగవద్గీతను అందజేయడం జరిగింది అని ఆయన తెలిపారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఇంట్లో భగవద్గీత ఉండాలనే చాలా మంచి ఉద్దేశంతో మంచాల శంకరయ్య చారిట బుల్ ట్రస్ట్ ద్వారా అందించడం జరుగుతోందని మంచాల శంకరయ్య చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానే ంధర్ గుప్త తెలిపారు. ప్రతి ఒక్కరు భగవద్గీతను చదవాలని జీవితాల్లో వచ్చే కష్టసుఖాలకు సంబంధించిన అన్ని పరిష్కారాలు భగవద్గీత ద్వారా లభిస్తాయి అని పేర్కొన్నారు. జీవితాన్ని ఏవిధంగా ఆనంద మయం చేసుకోవాలి అనే సందేశాన్ని శ్రీకృష్ణ భగ వంతుడు భగవద్గీత ద్వారా మనకు అందించారు అని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాట ఇస్తే మడిమ తిప్పని నాయకుడు - ఎంపీ అరవింద్

ఎడపల్లి, జనవరి 15 (ఆంధ్రప్రభ)
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు, ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా కొనసాగడం యావత్ రైతుల ముఖాల్లో చిరునవ్వును చిందించిందని బిజెపి బోధన్ అసెంబ్లీ కన్వీనర్ కురెళ్ళ శ్రీధర్, మండల అధ్యక్షులు కొలా ఇంద్రకరణ్, సీనియర్ నాయకులు కంధగట్ల రా%శీ%చందర్ అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు లో ప్రధాన భూమిక పోషించిన ఎంపీ అరవింద్, కేంద్రమంత్రి బండి సంజయ్ లకు పలువురు నాయకులు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మేడిపల్లి మండలం జానకంపేట గ్రామంలోని శివాజీ చౌక్ వద్ద బుధవారం నిర్వహించిన కార్యక్రమం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఎంపీ అరవింద్ చిత్రపటాల కు పార్టీ శ్రేణులు క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా

వారు మాట్లాడుతూ... నిజామాబాద్‌కు పసుపు బోర్డు తీసుకువస్తానని బాండ్ సైతం రాసిచ్చి తన మాట నిలబెట్టుకున్న ఎంపీ అరవింద్ను ప్రజలు ఎన్నడకి మరువరని, పసూపు బోర్డు ఏర్పాటలో ఆయన కృషి ఎనలేనిదని వారు కొనియాడారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా 2023 అక్టోబర్ 1న మహబూబ్నగర్ లో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించిన ట్లుగానే పసుపు బోర్డును ఏర్పాటు చేసి జాతీయ కార్యాలయాన్ని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభించడం చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని అన్నారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్గా ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన భాజపా నాయకులు పల్లె గంగారెడ్డిని నియమించడం ఎంతో సంతోషకరమైన విషయమని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు భాజపా పార్టీ ప్రత్యేక గుర్తింపునిస్తుందని చెప్పడానికి ఇదొక నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు కురెళ్ల శ్రీధర్, కోలా ఇంద్రకరణ్, కధగట్ల రాంచందర్లను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మంద సంజీవ్,, సృజన్, గెంటె శ్రీనివాస్ ప్రవీణ్ , సంజీవ్ ,మురళి ,కిరణ్, సుమన్, మదన్, పీట్లా రాము , వీరవతిని. రాజు తదితరులు పాల్గొన్నారు.

పసుపు బోర్డు ఏర్పాటు సంక్రాంతి కానుక

భీంగల్ టౌన్, జనవరి 15 (ఆంధ్రప్రభ)
తెలంగాణ పసుపు రైతులకు కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి కానుకగా పసుపు బోర్డు ప్రకటించిందని బీజేపీ టౌన్ అధ్యక్షులు కనికరం మధు అన్నారు. బుధవారం భీంగల్ పట్టణంలో పసుపు బోర్డు ప్రకటన నేపథ్యంలో ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి పియుష్ గొయల్, నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏండ్ల సంధి ఈ ప్రాంతం పసుపు రైతులు ఎదురు చూస్తున్న కళ నెరవేర్చడం జరిగిందన్నారు. నిజామాబాదు లో

పసుపు బోర్డు ఏర్పాటు తో పాటు బోర్డు చైర్మన్ గా పల్లె గంగారెడ్డి ని నియమించడం పై హర్షం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు ఎంపీ అరవింద్ విజయం అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేయడం

పై ఈ ప్రాంతం రైతులు కేంద్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటారని, కేంద్రానికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు లక్ష్మణ్ గౌడ్, హరిప్రసాద్, పతాని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు గా బాధ్యతలు తీసుకున్న కనికరం మధుని బీజేపీ శ్రేణులు సన్మానం చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న దృశ్యం

నందిపేట, జనవరి 15 (ఆంధ్రప్రభ)
నంది పేటమండలంలోని చౌదమ్మ కొండూరు గ్రామానికి చెందిన గుండ్ల సుమన్ కు బుధవారం సీఎం రిలీఫ్ అండ్ చెక్కును ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆర్మూర్ అసెంబ్లీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అనారోగ్యంతో బాధపడుతున్న గుండ్ల సుమన్ కు 60,000 రూపాయలను చేక్కును ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందమహిపాల్ ,డిసిసి డెలిగేట్ దేవిదాస్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేతిరి గంగాసాయిలు, నాయకులు ఈ సంజీవ్ కే. పోశెట్టి, జే.దేవిదాస్ డి. శ్రీనివాసరావు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గురుకులలో చేరండని అవగాహన సదస్సు

వేల్పూర్, జనవరి 15 (ఆంధ్రప్రభ)

రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు అతిథి డిగ్రీ లెక్చరర్ గాదేపల్లి గంగాలక్ష్మి కెమిస్ట్రీ డిఎల్ అధ్వర్యంలో వేల్పూర్ మండలం పడగల్ పోచంపల్లి గ్రామంలో ప్రభుత్వ గురుకులలో చేర్పించాలని సెక్రెటరీలకు వినతి పత్రం అందజే శారు. అనంతరం డిగ్రీ లెక్చరర్ గాదేపల్లి గంగాలక్ష్మి మాట్లాడుతూ 2025వ నూతన సంవత్సరం విడుదల చేసిన గురుకుల 5వ క్లాస్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో ప్రవేశాల కొరకు విషయం గ్రామ యువకులను, విద్యార్థులను కలిసి సద్వినియోగం చేసుకోవాలని అవగాహన సదస్సు నిర్వహించారు. 6,7,8,9,10 క్లాసులలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే లిమిటెడ్ సీట్స్ కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుగ్రామాల సెక్రటరి, సజన్, కారోబార్లు, సంజీవ్, యువకులు మహేష్, రాజు, విద్యార్థులు, పిల్లలు, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 జనవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లింపవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942510197	దండు ఎ రెడ్డి	తండ్రి దండు వెంకట్ రెడ్డి	2 20 1, మధ్దెల చెరువు, ఐఎన్‌డి నిజామాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, తెలంగాణ- 503187	13-01-2024	165550.90
2.	జూబ్లీహిల్స్	103942512491	పినం మేఘన	తండ్రి పినం	ఇం.నెం. 2-6-33, పూసల గల్లి, బాలాజీ భవన్ దగ్గర, నిజామాబాద్,తెలంగాణ- 503001	26-07-2024	222,669.95

వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్